# JAWAHARNAGAR POLICE NABBED ROBERERS WITHIN 24 HOURS

**(Capital Information)**

**Hyderabad,** Apr 29 : The victim Smt Alakuntla Kavitha, aged 30 yrs, is resident of Shameerpet. She is working in Biryani Mall, Lothukunta. The accused Anoopsingh and Prakash Chand Meena are close friends. Accused Anoopsingh has previous criminal background (arrested from Karkhana PS in Cr No: 30/2022 U/s 392 IPC) Both the accused wants to lead their life lavishly. Owing to previous, background, A 1 Aneepsingh hatched a plan to commit robbery.



On 26.04.2023 at about 8 pm A1 called the complainant under the guise of cooking work. Believing him, the victim got down at Hakimpet where A1 and A2 discussed for some time. Thereafter, promising to drop victim at her house, both took her on Hero Honda Splendor of A1 towards BITS College and pounced upon victim, held her neck, robbed her chain, bag containing net cash Rs.3,000/- mobile and fled away.

The Jawaharnagar police investigated the case effectively and apprehended both the accused within no time and recovered the property

Under the supervision of D.S Chouhan, CP Rachakonda sir, DCP Malkajgiri madam, DCP SOT Malkajgiri, DCP Crimes, ACP Kushaiguda, Police Jawaharnagar apprehended the accused and sent them to judicial custody. The names of officers who nabbed the accused, Seetharam, SHO, Jawaharnagar, SIs Mohan, Rambabu, and, HC Shekar, PC Prashant.

Telangana Today

# In Brief

HYDERABAD

## Police nab two robbers

The Jawaharnagar police on Saturday arrested two robbers. Anoop Singh (32) and Prakash Chand Meena (31) had called the victim for cooking work to Hakimpet on Thursday night and discussed about the work related issues. "On pretext of dropping the woman back at her residence, they took her on a motorcycle to an isolated place and snatched away a mobile phone, a gold chain and cash Rs 3,000 from the victim. Later, the duo fled away from the spot," said SHO officer.

# రాబరీ కేసులో ఇద్దరి అరెస్టు

- పని ఉందని చెప్పి మహిళలను దోచుకున్న నిందితులు
- వివరాలు వెల్లడించిన రాచకొండ సిపి డిఎస్ చౌహాన్



**మనతెలంగాణ/సిటీబ్యూరో:** వంట చేసే పనిఉందని చెప్పి మహిళను పిలిపించి ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలు, రోల్డ్ గోల్డ్ వస్తువులు దోచుకున్న ఇద్దరు నిందితులను జవహర్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్ తన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మల్కాజిగిరి జిల్లాకు చెందిన అనూప్ సింగ్ అలియాస్ బాబు, ప్రకాష్ చంద్ మీనా ఇద్దరు స్నేహితులు. ఇద్దరు వ్యసనాలకు బానిసలుగా మారారు. గతంలో అనూప్ సింగ్ నేరం చేయడంతో కార్ఖానా పోలీసులు అరెస్టు చేశారు. కాగా, శామీర్‌పేటకు చెందిన అలకుంట కవిత లోతుకుంటలోని బిర్యాని మాల్‌లో పనిచేస్తోంది. ఈ క్రమంలోనే అనుప్ సింగ్ ఈ నెల 26వ తేదీన కవితకు ఫోన్ చేసి కుకింగ్ పనిచేసే అవసరం ఉందని చెప్పడంతోహకీంపేటకు వచ్చింది. ఆమెను తీసుకుని బిట్స్ కాలేజీ వైపు తీసుకుని వెళ్లిన నిందితులు ఆమె మెడలోని పుస్తెలతాడు, రోల్డ్‌గోల్డ్ వస్తువులు, మొబైల్, రూ.3,000 నగదును దోచుకుని అక్కడి నుంచి పారిపోయారు. వెంటనే బాధితురాలు జవహర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేశారు. ఇన్స్‌స్పెక్టర్ సీతారాం, ఎస్సైలు మోహన్, రాంబాబు, హెచ్‌సి శేఖర్, పిసి ప్రశాంత్ పట్టుకున్నారు.

# వంట చేయాలని పిలిచి బంగారం అపహరణ

జవహర్‌నగర్, ఏప్రిల్ 29: వంట చేయాలని ఓ మహిళను పిలిపించి ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలు, నగదును దొంగిలించారు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రాచకొండ సీపీ చౌహాన్ వివరాల ప్రకారం... శామీర్‌పేట గ్రామంలో నివసించే ఆలకుంట కవిత వంట పనిచేసుకుని జీవనం సాగిస్తోంది. ఈ నెల 26న హకీంపేటలో నివసించే అనూప్‌సింగ్ అలియాస్ బాబు(32), ప్రకాశ్‌చంద్ మీనా(31)లు కలిసి అదే రోజు రాత్రి 8గంటల ప్రాంతంలో మహిళకు ఫోన్ చేసి వంట పని ఉందని నమ్మించి హకీంపేటకు రప్పించారు. ఆ తర్వాత ద్విచక్రవాహనంపై బిట్స్ కళాశాల వైపు తీసుకెళ్లి నిర్మానుష్య ప్రాంతంలో ఆపి బాధితురాలిని బెదిరించి ఆమె మెడలో ఉన్న బంగారు ఆభరణాలతో పాటు రూ. 3వేల నగదు, సెల్‌ఫోన్, బ్యాగ్‌ను అపహరించి పారిపోయారు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న జవహర్‌నగర్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్నారు. 24 గంటల్లోపే నిందితులను పట్టుకున్న జవహర్‌నగర్ సీఐ సీతారాం, ఎస్సైలు మోహన్, రాంబాబు, హెచ్‌సీ శేఖర్, పీసీ ప్రశాంత్‌లను రాచకొండ సీపీ చౌహాన్, మల్కాజిగిరి డీసీపీ జానకి అభినందించారు.

# మహిళను బెదిరించి దోపిడీ

- 24 గంటల్లో నిందితుల అరెస్ట్

**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి):** వంట పని కోసం పిలిచిన మహిళను బెదిరించి ఆమె వద్ద ఉన్న నగలు, నగదు దోపిడీ చేసిన ఇద్దరు నేరస్థులను జవహర్‌నగర్ పోలీసులు 24 గంటల వ్యవధిలో పట్టుకున్నారు. వారి వద్ద నుంచి చోరీ చేసిన నగదును స్వాధీనం చేసుకున్నారు. కమిషనరేట్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ డీఎస్ చౌహాన్ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మల్కాజిగిరి హకీంపేట ప్రాంతానికి చెందిన అనూప్ సింగ్(32), ప్రకాష్ చంద్ మీనా(31) సులభంగా డబ్బు సంపాదించేందుకు దోపిడీ చేయాలని పథకం రచించారు. అందులో భాగంగా లోతుకుంట బిర్యానీ హాల్‌లో పనిచేస్తున్న ఆలకుంట్ల కవిత (30)ను సంప్రదించారు. ఫంక్షన్‌లో వంట పని ఉందని, తమతో రావాలని కోరారు. వారి మాటలు నమ్మిన కవిత వారి వాహనంపై బయలుదేరింది. నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లిన తర్వాత వీరిద్దరూ కవితను బెదిరించి, ఆమె వద్ద ఉన్న పుస్తెల బిళ్ల, రోల్డ్‌గోల్డ్ పుస్తెల తాడు, రూ.3వేలు, మొబైల్ ఫోన్ తీసుకొని పరారయ్యారు.

బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న జవహర్‌నగర్ పోలీసులు గంటల వ్యవధిలోనే నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. కేసు ఛేదనలో ప్రతిభ చూపిన సిబ్బందిని సీపీ డీఎస్ చౌహాన్ అభినందించారు.

# మహిళను బెదిరించి దోపిడీ

- 24 గంటల్లో నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి):** వంట పని కోసం పిలిచిన మహిళను బెదిరించి ఆమె వద్ద ఉన్న నగలు, నగదు దోపిడీ చేసిన ఇద్దరు నేరస్థులను జవహర్‌నగర్ పోలీసులు 24గంటల వ్యవధిలో పట్టుకున్నారు. వారి వద్ద నుంచి చోరీ చేసిన నగదును స్వాధీనం చేసుకున్నారు. కమిషనరేట్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ డీఎస్ చౌహాన్ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మల్కాజిగిరి హకీంపేట ప్రాంతానికి చెందిన అనూప్ సింగ్(32), ప్రకాష్ చంద్ మీనా(31) సులభంగా డబ్బు సంపాదించేందుకు దోపిడీ చేయాలని పథకం రచించారు. అందులో భాగంగా లోతుకుంట బిర్యానీ మాల్‌లో పనిచేస్తున్న ఆలకుంట్ల కవిత (30)ను సంప్రదించారు. ఫంక్షన్‌లో వంట పని ఉందని, తమతో రావాలని కోరారు. వారి మాటలు నమ్మిన కవిత వారి వాహనంపై బయలుదేరింది. నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లిన తర్వాత వీరిద్దరూ కవితను బెదిరించి, ఆమె వద్ద ఉన్న పుస్తెల బిళ్ల, రోల్డ్‌గోల్డ్ పుస్తెల తాడు, రూ. 3వేలు, మొబైల్ ఫోన్ తీసుకొని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న జవహర్‌నగర్ పోలీసులు గంటల వ్యవధిలోనే నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి చోరీ సొత్తును రికవరీ చేశారు. కేసు ఛేదనలో ప్రతిభ చూపిన సిబ్బందిని ఈ సందర్భంగా సీపీ డీఎస్ చౌహాన్ అభినందించారు.